

సాహిత్య చరిత్రలో..

సాహితీ స్రవంతిది చారిత్రక అధ్యాయం

- సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి
- చారిత్రక నవల చతురిక ఆవిష్కరణ
- సాహితీ స్రవంతి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

తెలుగు సాహిత్య చరిత్రలో సాహితీ స్రవంతిది చారిత్రక అధ్యాయమని, ప్రగతి శీలసాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో విశేషమైన కృషి చేస్తుందని ప్రసిద్ధజర్నలిస్ట్, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి అన్నారు. తెలకపల్లి నరసింహయ్య 6వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన నివాసాన్ని సాహితీ స్రవంతి ప్రాంతీయ కార్యాలయంగా శనివారం ఉదయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగానే 108 సంవత్సరాల క్రితం అనగా 1917లో కర్నూల్‌లో అచ్చయిన ఉయ్యాలవాడ రామచంద్రారావు చతురిక నవలను ప్రచురించి వెలువరించారు. ఈ పుస్తకాన్ని గాడిచర్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర ఆవిష్కరించారు. అంతకు ముందు సాహితీ స్రవంతి ప్రాంతీయ కార్యాలయాన్ని సైతం కల్కూర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ చారిత్రక నవలను తన పరిశోధనలో భాగంగా తెలకపల్లిరవి తీసుకువచ్చారు. అనంతరం జరిగిన పుస్తకావిష్కరణ సభకు సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారమోహన్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముందుగా తెలకపల్లి నరసింహయ్య చిత్రపటానికి అతిథులు వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఆవిష్కర్త మాట్లాడుతూ సాహిత్య చరిత్రలో కర్నూలు ప్రాంతానికి విశిష్టమైన స్థానం ఉందని ఎంతో మంది చారిత్రక పరిశోధకులు స్వరాజ్యానికంటే ముందు ఆనాటి సమాజానికి గొప్ప సాహిత్యాన్ని అందించారని, అందులో వనంశంకరశర్మ, గాడిచర్ల సర్వోత్తమరావు ప్రముఖులని అన్నారు. తెలకపల్లిరవి మాట్లాడుతూ 1917లో కర్నూల్లో ముద్రితమై పరిశోధనల చరిత్ర కెక్కని నవల చతురిక అని అన్నారు. కర్నూలు కేంద్రంగా అనేక సాహిత్య ఉద్యమాలను తమ నివాసం నుంచి నడిపామన్నారు. సాహిత్య సంస్కృతిక ఉద్యమాలకు ఎంతో చేయూతనిచ్చిన నరసింహయ్య ఆశయాలకు పునరంకితం అవుతామన్నారు. సాహితీ స్రవంతి ఆవిర్భావం నుంచి కర్నూలు ప్రధానకేంద్రంగా సాహిత్య ఉద్యమం కొనసాగిందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన లలిత కళాసమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సాహితీ స్రవంతి కార్యాలయం సాహిత్య సాంస్కృతిక కేంద్రంగా విరజిల్లాలని ఆకాంక్షించారు. ప్రముఖ నవలా రచయిత అజీజ్ మాట్లాడుతూ చతురిక నవల కర్నూలు సాహిత్య చరిత్రను మలుపు తిప్పుతుందని గొప్ప పరిశోధనా గ్రంథం అవుతుందన్నారు. చరిత్రకారుల కందని ఈ నవల సాహిత్య చరిత్రలో ఒక పుటను సంపాదించుకుంటుందని, దీన్ని తెలకపల్లి రవి సేకరించి కూర్పు చేయడం గొప్ప పరిశోధనకు నిదర్శనమన్నారు. సాహితీస్రవంతి నాయకురాలు, రచయిత్రి నాగమణి మాట్లాడుతూ తెలకపల్లి నరసింహయ్య ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యాలయం కొనసాగుతుందని, ఆయన ఆశయాలను తీసుకెళ్లడంలో తామందరం కృషి చేస్తామన్నారు. సభాధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ ప్రాచీనసాహిత్య ఆవిర్భావం నుంచి కర్నూలు జిల్లాకు విశిష్టమైన స్థానం ఉందని తొలి తెలుగుపదం నాగబు కంటే ముందు అంధిర లోకం అనే మాట కన్నమడకల శాసనంలో లభించిందని అన్నారు. కానీ సాహిత్యకారులు మాత్రం కర్నూలుకు విశిష్టస్థానం కల్పించలేదని అన్నారు. తొలి తెలుగు నవలగా పేర్కొంటున్న కందుకూరి రాజశేఖరచరిత్ర కంటే ముందు కర్నూల్లో నవల ఆవిర్భవించిందని అన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ ఈ నివాసానికి తనకు 45 సంవత్సరాల అనుబంధం ఉందని ఇక్కడి నుండి ఉద్యమాలను సాహిత్య ఉద్యమాలను నడిపామని సాహితీస్రవంతి కంటే ముందు దేశాభిమాని పేరుతో ఈ ఇంటి నుంచి కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. తిరిగి ఇక్కడ సాహితీస్రవంతి ప్రాంతీయకార్యాలయం ఏర్పాటు చేసుకోవడం టిఎన్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే అని అన్నారు. తెలకపల్లి హరి మాట్లాడుతూ ఉద్యమాలకు తమ కుటుంబం ఎప్పటికీ బాసటగా ఉంటుందని అన్నారు. సభలో విరసం నాయకులు పాణి, నాగేశ్వరాచారి, రాయలసీమ ప్రచురణల సంపాదకులు మారుతీ పౌరోహితం, ఇనాయతుల్ల, కవులు సయ్యద్ జహీర్ అహ్మద్, ఆద్య మెడికల్స్ అధినేత ఏవీ రెడ్డి, సాహితీ స్రవంతి కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులు ఎంపి బసవరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల బసప్ప, ఆవుల చక్రపాణియాదవ్, నగరాధ్యక్షులు విజయులు తనగల, ప్రధాన కార్యదర్శి అయ్యన్న, నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, నీలంవెంకటేశ్వర్లు, కవులు పార్వతయ్య, రేవుల శ్రీనివాసులు, మునిస్వామి, బోయ మండ్ల శేఖర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర కల్కూర, తెలకపల్లి రవి తదితరులు



మాట్లాడుతున్న చంద్రశేఖర కల్కూర



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

నరసింహయ్య ఆశయ సాధనే

నిజమైన నివాళి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

తెలకపల్లి నరసింహయ్య ఆశయ సాధనే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. కర్నూలు పాతబస్తీలోని హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్‌లో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి షరీఫ్ అధ్యక్షతన నరసింహయ్య ఆరో వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ నరసింహయ్య పోరాటాలను, త్యాగాలను కొనియాడారు. అనేక సందర్భాలలో నరసింహయ్య ఆరోగ్యం బాగోలేక అనేకమార్లు చికిత్సలు చేయించుకున్నప్పటికీ ఏమాత్రం జంకకుండా పేద బడుగు బలహీన వర్గాల కోసం, కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, ఆయన స్వగ్రామమైన గార్గేయపురంలో మత కలహాలు జరిగినప్పుడు, భూములకు సంబంధించి భూస్వాములకు, దళిత మైనార్టీలకు ఘర్షణ జరిగినప్పుడు నరసింహయ్య నాయకత్వం వహించి పేద, బడుగు, బలహీన వర్గాల వారికి భూముల పంచి ఇవ్వాలని ఆనాడు పోరాటం చేశారని వారు గుర్తు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పార్టీ నిర్మాత నరసింహయ్య అని, ఈరోజు సిపిఎం పార్టీ ఇంత బలోపేతమై పెద్ద సంఖ్యలో కార్మికులు, కర్షకులు, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉన్నారంటే అది కామరెడ్డి, నరసింహయ్య చలువ అని కొనియాడారు. నరసింహయ్య ఆశయాల కోసం అహర్నిశలు ప్రజలలో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అలాగే ప్రభుత్వాలు వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు, ఆందోళనలు చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు డి.అబ్దుల్ దేశాయ్, కె.ఃరామకృష్ణ, నగర నాయకులు వి.నాగస్వాములు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈ.రాజు, రాంబాబు, ఈశ్వర్, ఎం పెద్ద సుంకన్న, గిడ్డయ్య, మహమ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నరసింహయ్య ఆశయాలు కొనసాగిస్తాం

కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత టి నరసింహయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల పేర్కొన్నారు. నరసింహయ్య ఆరో వర్ధంతిని కల్లూరు సూర్యనారాయణ భవన్‌లో సిపిఎం నగర కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా టి నరసింహయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉద్యమాన్ని నిర్మించడం కోసం అహర్నిశలు కృషి చేసి జిల్లా అంతట ఉద్యమాన్ని నిర్మించిన ఘనత నరసింహయ్య దేనని తెలిపారు. ఆదోని ప్రాంతంలో మిల్లులలో పనిచేసే కార్మికుల కోసం కూడా ఆయన కృషి చేశారని తెలిపారు. ఉన్నత కుటుంబంలో జన్మించి ఉన్నత ఆశయాలతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఎనలేని ఖ్యాతి గడించిన వ్యక్తి నరసింహయ్య అని తెలిపారు. రాష్ట్ర అబివృద్ధి కోసం ఆదివారం ఉదయం 10 గంటలకు లలిత కళా సమితిలో నరసింహయ్య వర్ధంతి సందర్భంగా సదస్సును ఏర్పాటు చేశామని, ఈ సదస్సులో మేధావులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, టి.రాముడు, జిల్లా కమిటీ సభ్యులు వై.నాగేష్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.సాయి బాబా, సుధాకరప్ప, కె ప్రభాకర్, నగర కమిటీ సభ్యులు జి.ఏసు, మహమ్మద్ రఫీ, ఎస్ఎఫ్ఐ నాయకులు అబ్దుల్లా, రంగప్ప, జె శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నిర్మల, రాధాకృష్ణ, రాముడు, తదితరులు

పైసా వసూల్..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సంక్రాంతి సందర్భంగా ఆర్టీసి ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ ఛార్జీలు వసూలు చేస్తుంటే ప్రయివేటు ట్రావెల్స్ మాత్రం మామూలు సర్వీసుల్లోనే అదనపు ఛార్జీ వసూలు చేసేస్తున్నారు. అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా ఛార్జీలను నియంత్రించాల్సిన రవాణా శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టీసిలోని సూపర్ లగ్జరీ బస్సుల్లో కర్నూలు నుంచి హైదరాబాద్‌కు రూ.350 ఉండగా అదే మార్గంలో ప్రయివేటులో నాన్ ఎసి సీటర్‌లో రూ.1500 వరకూ, ఎసి సీటర్‌లో రూ.1200 నుంచి రూ.2111, నాన్ ఎసి స్లీపర్‌లో అయితే రూ.900 నుంచి రూ.2వేల వరకూ, ఎసి స్లీపర్‌లో రూ.1749 నుంచి రూ.3399 వరకూ వసూలు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో కర్నూలు నుంచి హైదరాబాద్ వెళ్లే వారి సంఖ్య ఎక్కువ ఉండటంతో ఆ రూట్‌లో ప్రయివేటు ట్రావెల్స్ అధిక మొత్తంలో దండుకుంటున్నాయి. హైదరాబాద్ నుంచి నంద్యాలకు ఎపిఎస్ఆర్‌టిసిలో రూ.490 ఉండగా అదే మార్గంలో ప్రయివేటులో నాన్ ఎసి సీటర్‌లో రూ.600 నుంచి రూ.1290 వరకూ, ఎసి సీటర్‌లో రూ.850 నుంచి రూ.2590, నాన్ ఎసి స్లీపర్‌లో అయితే రూ.1400 నుంచి రూ.3వేల వరకూ, ఎసి స్లీపర్‌లో రూ.1100 నుంచి రూ.2990 వరకూ వసూలు చేస్తున్నారు. కర్నూలు నుంచి విజయవాడకు ఆర్టీసి సూపర్ లగ్జరీలో రూ.512 ఛార్జీ ఉండగా ప్రయివేటులో సీటర్‌లో రూ.858 వరకూ వసూలు చేస్తున్నారు. అదే మార్గంలో ఆర్టీసి స్లీపర్‌లో రూ.870 ఉండగా ప్రయివేటులో రూ.990 నుంచి రూ.1130 వరకూ ఉంది. విజయవాడ నుంచి కర్నూలుకు స్లీపర్‌లో రూ.800 నుంచి రూ.1090 వరకూ వసూలు చేస్తున్నారు. పండుగల నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు పలు మార్గాల్లో నిరంతరం ప్రత్యేక తనిఖీలు చేయాల్సి ఉంది. ఎక్కువ మొత్తంలో ఛార్జీలు వసూలు చేసినా, బస్సులకు ఫిట్‌నెస్ లేకపోయినా జరిమానా విధించడం, వాహనాలను సీజ్ చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆ పరిస్థితి కనిపించడం లేదు. ప్రయి వేటు బస్సుల్లో అధిక ఛార్జీల వసూలును నియంత్రించడంలో రవాణా శాధికారులు విఫలఎయ్యారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సంక్రాంతికి ధరాఘాతం : సంక్రాంతి పండుగకు కలకూర వంటలు, గాజరగడ్డతో కూర చేస్తారు. నువ్వులు కలిపిన సజ్జరొట్టెలు చేసుకుని తింటారు. బెల్లం అన్నం పిండి వంటలు, భక్షాలు చేస్తారు. ఈ సంక్రాంతికి సామాన్యులకు ధరాఘాతం తప్ప నిత్యావసరాల ధరలు పైపైకి పెరుగుతుండటంతో పండుగ చేసుకోవాలంటే సామాన్యులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. నలుగురు కుటుంబ సభ్యులున్న ఇంటిలో పిండి వంటలు చేసుకునేందుకు కనీసం రూ.500 వెచ్చించాల్సి వస్తోంది. దీంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. కొందరు ఉన్న దాంతో కొద్ది మొత్తంలో పిండి వంటలు చేసుకుంటుండగా మరికొందరు పాయసంతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. చాలా మంది ఇంట్లో స్టవ్ వెలిగించాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

వణికిస్తున్న చలి : సాయంత్రం కూడా కాకముందే వాతావరణం చల్లగా మారిపోతోంది. రాత్రి గడిచేకొద్దీ మరింత చల్లగా మారి జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమయంలో బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. వెచ్చదనం కోసం తపించిపోతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. కర్నూలు, కోడుమూరు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, నంద్యాల, ఆత్మకూరు, బనగానపల్లె ఇలా అన్ని చోట్లా శీతలగాలులు వీస్తున్నా యి. చాలా ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పడిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో చలి కారణంగా ప్రజలు జలుబు, దగ్గు, బారిన పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది శ్వాసనాళాలు మూసుకుపోయి ఉపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అదే సమయంలో ఒక రకమైన ఇన్ఫ్లుయెంజా వైరస్ కూడా ఈ సీజన్లో వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శీతల గాలుల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

అవీ..ఇవీ..అన్నీ..

జాతీయ యువజన దినోత్సవం జిల్లా వ్యాప్తంగా స్వామి వివేకానంద విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, వృషభాల పోటీలు, రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించారు. సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆట, పాట కార్యక్రమాలు నిర్వహించారు.





జిల్లా లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

గూడూరులో ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచారు. గూడూరులో జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత సంత మార్కెట్ సమీపంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కలెక్టర్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. నిర్వాహనకు సంబంధించిన ఫోటోలను సంబంధిత యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత వాతావరణం కల్పిస్తే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు.

'రాష్ట్ర సమగ్రాభివృద్ధి - ప్రత్యామ్నాయ మార్గాలు'

నేడు రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నరసింహయ్య ఆరవ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రత్యామ్నాయ మార్గాలు' అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు లలిత కళా సమితి సి.క్యాంపులో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ తెలిపారు. ఈ సదస్సులో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 2014లో రాష్ట్ర విడిపోయాక అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నదని తెలిపారు. 2014 నుండి ఇప్పటివరకు పాలించిన పాలక పార్టీలు రాష్ట్ర అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించాయన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అప్పటి ఎన్‌డిఎ ప్రభుత్వంతో కలిసి పాలన చేసిన ఆయన ఐదేళ్లపాటు అమరావతి చుట్టూ తిరిగాడే తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బటన్ నొక్కుడు తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టు గురించి, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించే అంశాలపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి కూడా రాష్ట్ర అభివృద్ధి పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి కూటమి పార్టీలు రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించేలాగా పాలక పార్టీలపై ఒత్తిడి తీసుకురావడం కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించడం కోసం జిల్లాలో ఉన్న మేధావులు ప్రముఖులు అభ్యుదయ కాముకులు ఈ సదస్సులో పాల్గొని అనేక సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి , మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ హాజరవుతున్నారని పేర్కొన్నారు.

ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కృషి

వర్ధతి సందర్భంగా టిడిపి నేతల ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు కృషి చేద్దామని టిడిపి నాయకులు అన్నారు. వర్ధంతిని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెయి. ప్రభాకర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఆకెపోగు ప్రభాకర్, పార్టీలో వివిధస్థాయి కమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి టిడిపి కర్నూలు జిల్లా ర్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం అవరణలో ఎన్‌టిఆర్ విగ్రహం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురగా ఉన్న ఆయన విగ్రహం దగ్గరకు ప్రదర్శనగా వెళ్లి పూలమాలలు వేసి శ్రద్ధాంజలిగటించారు. వారు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో మకుటం లేని కథానాయకునిగా పేరు గడించిన యన్.టి.రామారావు, తనను ఎంతగానో ఆదరించిన తెలుగుప్రజలకు ఏదైనా చేయాలన్న సంకల్పంతో రాజకీయరంగ ప్రవేశం చేశారన్నారు. 1982 మార్చి 29న టిడిపిని స్థాపించి రాష్ట్రం మొత్తం కలియతిరిగి అప్పటి వరకు రాష్ట్రంలో కొనసాగిన కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొనుచున్న సమస్యలను ఆకలింపు చేసుకొని కేవలం తొమ్మిదినెలలోనే పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చారన్నారు. ఇది గిన్నీస్ రికార్డుగా నిలిచిపోయిందన్నారు. రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. వివిధ స్థాయిన నాయకులు, కార్యకర్తలు, అభిమానలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.


పత్తికొండ: పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారకరామారావు వర్ధంతి ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కె.శ్యామ్ కుమార్ శనివారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్, ప్రభుత్వ డాక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పత్తికొండ, తుగ్గలి మద్దికేర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తుగ్గిలి : రాష్ట్ర శాలివాహన మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా తుగ్గలి టిడిపి కార్యాలయంలో రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ. శ్యామ్ కుమార్ ప్రారంభించారు. పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, క్రిష్ణగిరి, వెల్దుర్తి, మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా సేకరించిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదంలో గాయపడిన వారికి , తల సేమియా వ్యాధి పిల్లలకు, రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు అందిస్తామని పేర్కొన్నారు.



ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న తిక్కారెడ్డి, బి.నాగరాజు, తదితరులు



పరిసరాల పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

పారిశుధ్య నిర్వహణకు ప్రజల సహకారం అవసరం కమిషనర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సూచించారు. శనివారం సి.క్యాంపు కూడలిలో నగరపాలక సంస్థ అధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్‌తో పాటు పోలీసు రెండోవ బెటాలియన్ డిఎస్‌పి మహబూబ్ బాష, పర్యావరణ నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిశోర్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా సి.క్యాంపు కూడలిలో మానవహారం నిర్వహించి, అందరిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వ్యాపారులకు అవగాహన కల్పించారు. బి.క్యాంపుపాకెట్ పార్కులో స్వచ్ఛత పనులు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని సానిటరీ డివిజన్లలో కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. వ్యాపారులు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా చెత్త కుండీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో 100శాతం ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుందని, ప్రజలు ఎక్కడపడితే అక్కడ ఇంటి చెత్త వేయకుండా, నగరపాలక వాహనాలకే అప్పగించాలని పేర్కొన్నారు. చెత్త కుప్పలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు, స్వచ్ఛ కర్నూలు సాధనకు నగర ప్రజలంతా సహకరించాలని కమిషనర్ కోరారు. ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, టిపిఆర్‌ఒ వెంకటలక్ష్మి, పారిశుధ్య తనిఖీదారులు అనిల్ కుమార్, హుస్సేన్, ఆర్.రాజు, రమేష్, వలి, మునిస్వామి, లోకేష్, ఆంజనేయులు గౌడ్, మల్లికార్జున, శానిటేషన్ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.





పంచలింగాలలో స్వచ్ఛదివస్‌లో ఎంపి నాగరాజు, సీనియర్ లీడర్‌కృష్ణయాదవ్

పరిశుభ్రతే 'స్వచ్ఛ దివస్' లక్ష్యం : ఎంపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపడుతోందని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మండల పరిష్యత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు. ఎంపి నాగరాజు మాట్లాడుతూ అందరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతకు ముందు పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కలిపించేందుకు ప్రదర్శనలో పాల్గొన్నారు. టిడిపి కోడుమూరు సీనియర్ లీడర్ కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ: గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామానికి చెందిన బొజ్జన్నకు సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా వచ్చిన రూ.1,00,218 చెక్కును ఎంపి బస్తిపాటి నాగరాజు తన కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు.లబ్ధిదారుడు బొజ్జన్న, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎంపి నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడుకుందాం అని వండికో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎవి. సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పేరుతో ప్రతి నెల మూడో శనివారం పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా వన్ డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎవి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఆవరణ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎవిఎంరావు, బాబు, మద్దమ్మ ,బి. నాగరాజు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలు మార్పు

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలోనీ గూడూరు సబ్ డివిజన్ విద్యుత్ సరఫరా నేడు ఫేస్ - 3 కు అంతరాయం ఉందని వ్యవసాయ విద్యుత్ సరఫరాలో చిన్న మార్పు ఉంటుందని ఎఇ సుమంత్ పేర్కొన్నారు. ఉదయం ఐదు గంటల నుండి తొమ్మిది గంటల వరకు, సాయంత్రం మూడు గంటల నుండి ఆరు గంటల వరకు విద్యుత్ వేళలు ఉంటాయన్నారు. రైతులు గమనించాలన్నారు. ప్రధానంగా ఈ ఒక్క రోజు వేళలు మార్పుకు సహకరించగలరనీ ఆయన పేర్కొన్నారు. రేపటి నుండి యధావిధిగా వేళలు ఉంటాయని సూచించారు.


మాట్లాడుతున్న నారాయణ

వలసల నివారణలో ప్రభుత్వం విఫలం

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి - ఆదోని

పనుల్లేక గ్రామీణ వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నా అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆదోనిలోని కార్యాలయంలో అధ్యక్షులు వీరశేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రతేడాది లక్షలాది మంది కూలీలు బతుకుదెరువు కోసం వలసలు వెళ్తున్నారని తెలిపారు. వలసల నివారణకు ప్రభుత్వం ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆదోని రెవెన్యూ డివిజన్ ప్రాంతంలో అక్టోబర్‌లోనే చేయడానికి పనులు దొరకక కూలీలు వలస వెళ్తున్నారని చెప్పారు. వలసల నివారణకు ప్రభుత్వం ఉపాధి హామీ చటాటన్ని సక్రమంగా అమలు చేయాలని, వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న వారికి అదనంగా వంద రోజులు కల్పించాలని కోరారు. అలాగే వేతనం కనీసం రూ.400 వచ్చేలాగా అధికారులు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో రాజకీయ జోక్యం మితిమీరి పోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి లేక తప్పనిసరి పరిస్థితుల్లో వలసలు వెళ్తున్నారని తెలిపారు. 'వలసల నివారణ-ప్రభుత్వాల వైఖరి' అనే అంశంపై ఈనెల 23న ఆదోనిలోని భావసార కల్యాణ మండపంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సదస్సుకు వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ చట్టం ప్రాజెక్టు డైరెక్టర్ హాజరవుతారని తెలిపారు. ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, జిల్లా సహాయ కార్యదర్శులు ఈ.తిక్కన్న, శ్రీరాములు, డి.రామాంజనేయులు, బి.బాలకృష్ణ, సురేంద్ర, జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, బాష, బజారి పాల్గొన్నారు.

ఘనంగా నరసింహయ్య వర్ధంతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

సిపిఎం కర్నూలు ఉమ్మడి జిల్లా ఉద్యమ నిర్మాత టి.నరసింహయ్య 6వ వర్ధంతిని శనివారం గోనెగండ్ల బస్టాండ్‌లో నిర్వహించారు. సిపిఎం మండల నాయకులు నబీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, మండల కార్యదర్శి బి.కరుణాకర్ మాట్లాడారు. సమ సమాజ స్థాపనకు కృషి చేసిన యోధుడు నరసింహయ్య అని కొనియాడారు. వెనుకబడిన రాయలసీమలో దగా పడ్డ ప్రజల హక్కుల కోసం నిరంతరం పరితపించి పోరాడారని తెలిపారు. సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు మునెప్ప, బతుకన్న, స్వామి, రామ కృష్ణ, నరసింహులు, బంగారు రాజు, వీరేష్, ఓంకార్, చెన్నకేశవులు పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని తెర్నెకల్ గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో నరసింహయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సిపిఎం శాఖ కార్యదర్శి మహబూబ్ బాష, సీనియర్ నాయకులు బజారి, గాజుల శ్రీనివాసులు, కెపి.రాముడు, పార్టీ సభ్యులు లక్ష్మిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రైతుసంఘం సీనియర్ కొండగిరి శ్రీరాములు, ప్రజాసంఘాల నాయకులు సుధాకర్, పురుషోత్తం, ఏలియా, లోకయ్య, శివ, రవి, ఐసావు పాల్గొన్నారు.


గోనెగండ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

పరిశుభ్రతను పాటించండి

- మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ కృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించి, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్‌ను ఉపయోగించి స్వచ్ఛ ఆదోనిగా మారుద్దామని మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ కృష్ణ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం సందర్భంగా ఆదోని మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రధాన రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మున్సిపల్ రోడ్డులో ప్రదర్శన నిర్వహించి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించామన్నారు. పరిసరాల శుభ్రతతో వ్యాధులు దరిచేరవని తెలిపారు. అనంతరం రోడ్డులో చీపురు పట్టి శుభ్రం చేశారు. ఉద్యోగులు వెంకట చలపతి రెడ్డి, రంజిత్, నాగరాజు ఉన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెస్ పార్కులో మున్సిపల్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పారిశుధ్య పనులను నిర్వహించారు. డిఇలు నీరజ, రాజు, ఎఇలు శరత్ చంద్ర, మదన్ కుమార్, మేనేజర్ వరప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సత్యన్న పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో సర్పంచి హైమావతి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. ఆదోని డిఎల్‌పిఒ నూర్జహాన్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రజలందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం స్థానిక అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులతో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి అనంతసేన, టిడిపి నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళబడేసా, నజీర్ సాహెబ్, తిరుపతయ్య నాయుడు, శ్రీధర్ నాయుడు, మదీన, కున్నూరు రమణ, జనసేన నాయకులు గానుగ బాష, మాలిక్, వార్డు మెంబర్ అక్బర్ పాల్గొన్నారు. **నందవరం** మండలంలోని 15 గ్రామాల్లో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' చేపట్టారు. గ్రామాల్లో ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశు భ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపిడిఒ పుల్లయ్య మాట్లాడుతూ... గ్రామంలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు షెడ్డుకు తరలించాలని గ్రామ అంబాసిడర్లు, సచివాలయ కార్యదర్శికి సూచించారు. అనంతరం ఆయన సోమలగూడూరు సచివాలయాన్ని సందర్శించారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఇఒఆర్‌డి సందీప్ పాల్గొన్నారు. **ఆస్పరి**లో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ శివశంకర్ నాయక్, సర్పంచి మూలింటి రాధమ్మ ప్రారంభించారు. స్థానిక సచివాలయం నుంచి బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపట్టి, దోమలు వృద్ధి చెందకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇఒఆర్‌డి విజయభాను, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, బిజెపి ఆలూరు ఇన్‌ఛార్జీ వెంకట రాముడు, కెడిసిసి జిల్లా బ్యాంకు మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి విజయ రాజు, విఆర్‌ఒలు అల్లాబకాష్, రజిని, ఎంపిటిసి నరసప్ప, జనసేన మండల కన్వీనర్ అరవింద్ పాల్గొన్నారు. **మంత్రాలయం**లో 'స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్'లో టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపిడిఒ శోభారాణి, ఇఒఆర్‌డి ప్రభావతి, కార్యనిర్వహణ అధికారి నాగరాజు, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, మాలపల్లి మాజీ సర్పంచి చావిడి వెంకటేష్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, ఎంపిటిసి ఎంబి.వెంకటేష్, పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు, నాయకులు అశోక్ రెడ్డి, మేకల నరసింహ, శివ, డేవిడ్ రాజు పాల్గొన్నారు. **చిప్పగిరి** అంబేద్కర్ సర్కిల్‌లో సర్పంచి గోవిందరాజులు, పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న అంగన్వాడీ కేంద్రం దగ్గర పరిసరాలను శుభ్రం చేయించారు. ఎంపిడిఒ అల్లా బకాష్, తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, సర్పంచి గోవిందరాజులు, ఎంపిటిసి రజిని, సాగునీటి సంఘం ఛైర్మన్ కిష్టప్ప, టిడిపి నాయకులు తిమ్మయ్య, పోతురాజు, రాముడు, కరి గోవిందు, సురేష్, బెల్దోన గోవిందు, నాగిరెడ్డి, ఇఒఆర్‌డి బాలన్న, ఎంఇఒ సావిత్రమ్మ, ఎపిఎం నాగార్జున పాల్గొన్నారు. **కౌతాళం**లో స్వేచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సచివాలయం-1 నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, స్వేచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, ఎంపిడిఒ సుబ్బరాజు, సర్పంచి పాల్ దినకరన్, టిడిపి సీనిరయర్ నాయకులు చెన్నబసప్ప, సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, టిప్పు సుల్తాన్, వెంకటపతి రాజు, ఇఒఆర్‌డి యోగేష్ రెడ్డి పాల్గొన్నారు.


గోనెగండ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


ఎమ్మిగనూరులో


ఆదోనిలో చీపురు పట్టిన ఛైర్మన్, కమిషనర్


మంత్రాలయంలో


చిప్పగిరిలో...


కౌతాళంలో


ఆస్పరిలో


నందవరంలో

బాలిక హింస, బాల్యవివాహాల నియంత్రణకు కృషి

- మహిళా కమిషన్ సభ్యులు రుఖియా బేగం

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాష్ట్రంలో బాలిక హింస నియంత్రణ, బాల్యవివాహాల నిర్మూలనకు అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సహకారం, సామూహిక సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు లయన్ డాక్టర్ రుఖియా బేగం తెలిపారు. శనివారం గోనెగండ్లలో ఐసిడిఎస్ ఎమ్మిగనూరు సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాసం శిక్షణకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంరక్షణ, సంక్షేమం కోసం ఎన్నో పథకాలు, నూతన చట్టాలను తెచ్చిందని తెలిపారు. బాలికలపై హింస, బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నియంత్రించలేక పోతున్నామని చెప్పారు. గ్రామాల్లో సచివాలయ మహిళా పోలీసు సిబ్బంది ఎవరికీ భయపడకుండా, ఇలాంటి రుగ్మతలు, దురాచారాలు, అఘాయిత్యాలపై స్పందించి ధైర్యంగా ముందుకొచ్చి పని చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను సెల్‌ఫోన్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా దుష్పరిణామాలకు దూరంగా ఉంచాలని కోరారు. డిసిపిఒ శారద, లీగల్ కం ప్రొఫెషనరీ ఆఫీసర్ శ్రీలక్ష్మి, సిఐ గంగాధర్, ఎంపిడిఒ మణిమంజరి, సిడిపిఒ సఫరున్నీసా బేగం మాట్లాడుతూ... తల్లిదండ్రుల వలసల వల్ల బాలికలపై అభద్రతభావం, వృద్ధులైన పెద్దల కోరికలు, త్వరగా పెళ్లి చేస్తే మంచిదనే మూఢనమ్మకాలు లాంటివి, దీనికి కారణాలుగా గుర్తించామని తెలిపారు. వీటి నివారణకు విద్యాశాఖ, వెలుగు, ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ లాంటి ఏడు శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని కోరారు. వివిధ బాలిక సంరక్షణ చట్టాలు, హెల్ప్‌లైన్ నెంబర్లతో కూడిన గోడపత్రికను విడుదల చేసి, బాలిక సంరక్షణకు పాటుపడతానని ప్రతిజ్ఞ చేయించారు. ఇఒఆర్‌డి అనంత శయన, వెలుగు ఎపిఎం హేమలత, కులుమాల ఎస్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాముడు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జరీన, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఎంపిహెచ్ఇఒ సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు రుఖియా బేగం

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే నినాదంతో ఏడు నెలల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు వర్ధంతిని పోటాపోటీగా నిర్వహించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డితో కలిసి పలువురు నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న టిడిపి జెండా కట్ట వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఆయన కుమారుడు రాకేష్ రెడ్డి పట్టణ ఇన్‌ఛార్జీ వరదరాజులు, నాయకులు అశోక్ రెడ్డితో కలిసి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీమఠం శ్రీరామ సర్కిల్ సమీపంలో ఉన్న ఆర్చి వద్ద యాచకులకు, వృద్ధులకు, చిన్నారులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రాఘవేంద్ర రెడ్డి కూడా స్థానిక శాంతి ధామా వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలను వడ్డించి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అందించాలని ఎన్‌టిఆర్ టిడిపిని స్థాపించారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. తిక్కారెడ్డి గ్రూపు బీసీ సెల్ అధ్యక్షులు అమర్‌నాథరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి, మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, పవన్ కుమార్, కృష్ణ మోహన్ రెడ్డి, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ వట్టెప్ప గారి నరసింహ, హండే అనుమంతు, వనికె నాగరాజు, గణేకంటి రఘు, గణేకంటి రామకృష్ణ, మద్రి ఏబు, విద్యాకమిటీ ఛైర్మన్ గణేకంటి గురురాజ, రాఘవేంద్ర రెడ్డి గ్రూపు నుంచి మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, మాలపల్లి మాజీ సర్పంచి చావిడి వెంకటేష్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, ఎంపిటిసి ఎంబి.వెంకటేష్, హైస్కూల్ ఛైర్మన్ మద్రి నరసింహ, నాయకులు డిసి.తిమ్మప్ప, శివ, రాఘన్న, డేవిడ్ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలో ఎన్‌టిఆర్ వర్ధంతిని మండల నాయకులు వేర్వేరుగా నిర్వహించారు. వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతుల గ్రూపునకు చెందిన వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, మల్లయ్య, టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ గ్రూపునకు చెందిన కప్పట్రాళ్ల మల్లికార్జున, ఈదుల దేవరబండ సుభాను, బడిగింజల రంగన్న, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, మనకన్న, దేవనకొండ సర్పంచి రంగ లక్ష్మి భర్త బండ్లయ్య, తెలుగు యువత ఆలూరు అధ్యక్షులు రాజాసాబ్, వెలమకూర్ సర్పంచి భాస్కర్, వెంకటస్వామి గౌడ్ వర్ధంతి నిర్వహించారు. **ఆదోని** పట్టణంలోని నిర్మల్ థియేటర్ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్పతో కలిసి టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు పండ్లు పంపిణీ చేశారు. భూపాల్ చౌదరి, తిమ్మప్ప, వెంకటేష్, రామకృష్ణ, బాబు నాయుడు, మదిరే వీరేష్, సజ్జాత్, కాశప్ప, రాజు, కల్లుపోతుల రంగన్న, లక్ష్మీనారాయణ ఉన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. నాయకులు ఫక్రుద్దీన్, రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బుద్ధారెడ్డి, మల్లికార్జున, రామకృష్ణ, మల్లేష్ ఉన్నారు. అలాగే టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఇంటి నుంచి నిర్మల్ థియేటర్ ఎన్‌టిఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిపి మురళీ, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రామకృష్ణ, మాజీ ఎంపిటిసి, సర్పంచి కపటి మాధవ్, కొత్తూరు సర్పంచి నాగరాజు, బైచిగేరి ఓంకార్, గనేకల్లు మల్లయ్య, ఎల్లప్ప, బంగారు బాబు, లక్ష్మన్న, మండగిరి బాబురావు, ఆటో రెడ్డి, పరమేష్, రవి, లక్ష్మన్న, బైచిగేరి రాజు, ఖాసీం, అశోక్, ప్రభు, సంతేకుడ్లూరు విజయ్, మహాలింగ, రఘు, కపటి మహాదేవ్, వర్మ, జగదీష్, అల్తాఫ్, సిరాజ్ పాల్గొన్నారు. **ఆలూరు**లోని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మహిళా నాయకులు జ్యోతి స్వగృహంలో ఎన్‌టి.రామారావు వర్ధంతి నిర్వహించారు. టిడిపి కార్యకర్తలతో కలిసి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కురువ జయరాం, వెంకట్రాముడు, రెహమాన్, గోవిందు పాల్గొన్నారు. అలాగే ముద్దనగేరిలో గ్రామస్తులతో కలిసి టిడిపి సీనియర్ నాయకులు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణ రెడ్డి నివాళు లర్పించారు. **ఆస్పరి**లోని గాంధీ పార్కు వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ, మాజీ ఎంపిటిసి వెంకటేష్, టిడిపి మండల మాజీ కన్వీనర్ తిమ్మన్న ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రి లో గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎంపిటిసి నరసప్ప, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, నాయకులు సంజన్న, రాజశేఖర్, గోపాల్, ప్రకాష్, సుదర్శన్, వీరేష్, శ్రీను, రామాంజి, వీరేష్, మహానంది, రవి, తిమ్మప్ప, ఉపేంద్ర, మోహన్ పాల్గొన్నారు. **కౌతాళం**లో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు చెన్నబసప్ప, శివమోహన్‌రెడ్డి, కోట్రేష్ గౌడ్, కురుగోడు, రమేష్ గౌడ్‌లు పాత టిడిపి కార్యాలయం వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్త టిడిపి కార్యాలయం వద్ద టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, టిప్పు సుల్తాన్, వెంకటపతి రాజు, కురువ వీరేష్‌లు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని కోరారు. **హాలహర్వి**లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి జెండా కట్ట దగ్గర ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, జిల్లా కార్యదర్శి కృష్ణమ నాయుడు, నీటి సంఘం ఛైర్మన్ మల్లప్ప, హాలహర్వి సర్పంచి మల్లికార్జున, అసుండి శ్రీధర్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పాత తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు ప్రతాప్, ఉరుకుందయ్య శెట్టి, ప్రతాప్, శ్రీకాంత్ శెట్టి, బందే నవాజ్, కలీముల్లా, నాయకులు ఫరూక్, నరసప్ప, శ్రీధర్ నాయుడు పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి యువ నాయకులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, నాయకులు మల్లికార్జున, మీసేవా ఆంజనేయులు, వీరేష్ గౌడ్, సత్యన్న, అంజి, బాషా, ఆదాం, ఆశీర్వాదం, సుధాకర్, క్రాంతికుమార్ పాల్గొన్నారు. **హోళగుంద**లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నాయకులు వన్నూరప్ప, పక్కిరప్ప, అయ్యాలప్ప, లక్ష్మయ్య, సీనియర్ నాయకులు విరుపాక్షి, కత్తి నరసన్న, కురుకుంద ఉసేని, దేవరాజ్ పాల్గొన్నారు.



మంత్రాలయంలో నివాళులర్పిస్తున్న రాఘవేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి



ఆస్పరిలో నివాళులర్పిస్తున్న నాయకులు


ఆదోనిలో బ్రెడ్లు పంపిణీ చేస్తున్న ఉమాపతి నాయుడు, దేవేంద్రప్ప


ఆదోనిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కృష్ణమ్మ



దేవనకొండలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న నాయకులు


ఆలూరులో నివాళులర్పిస్తున్న నాయకులు


ఆలూరులో


కౌతాళంలో


కౌతాళంలో నివాళులర్పిస్తున్న నాయకులు


హాలహర్విలో

కర్ణాటక మద్యం స్వాధీనం

పజాశక్తి - ఆదోని


ప్రొహిబేషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కౌతాళం మండలం కామవరం గ్రామంలో కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నామని ఆదోని ప్రొహిబేషన్ ఎక్సైజ్ సిఐ ఎస్‌కె.సైదుల్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. కామవరం గ్రామంలో బోయ రమేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కర్ణాటక మద్యం రెండు బాక్సుల్లో 192 ప్యాకెట్లు కలిగి ఉండగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని, మద్యాన్ని సీజ్ చేశామన్నారు.


మద్యాన్ని, నిందితుని చూపుతున్న పోలీసులు

ఘనంగా మాధవరావు దేశాయ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - నందవరం

టిడిపి నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవరావు దేశాయ్ 57వ పుట్టినరోజు వేడుకలను శనివారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

హత్యకేసు నిందితులు అరెస్టు

- రిమాండ్‌కు తరలింపు - డీఎస్పీ వెంకటరామయ్య, సిఐ వెంకట చలపతి

ప్రజాశక్తి - చిప్పగిరి

బంటనహాల్ గ్రామంలో కాజీపురం రామాంజనేయులు హత్య కేసులో ప్రధాన నిందితులు తలారి సురేష్, కృష్ణమూర్తితో పాటు మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య తెలిపారు. శనివారం చిప్పగిరి పోలీసు స్టేషన్‌లో ఆలూరు సిఐ వెంకట చలపతి, ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. నిందితులను మీడియా ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట రామయ్య మాట్లాడారు. ఈనెల 12న బంటనహాళ్ గ్రామంలో దారికి రాళ్లు అడ్డు పెట్టారని తలారి సురేష్, కాజీపురం రామాంజనేయులు గొడవకు దిగి తలారి సురేష్‌ను చెప్పులతో కొట్టారని తెలిపారు. మనస్తాపం చెందిన తలారి సురేష్, 13న రామాంజనేయులు ఇంటిపై తన బంధువులతో కలిసి గునప పారలు, వేటకొడవళ్లతో దాడి చేసి తలపై కొట్టడంతో 16న ఉదయం 11 గంటల సమయంలో కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ కాజీపురం రామాంజనేయులు మృతి చెందినట్లు చెప్పారు. నిందితులు ఏడుగురిపై హత్య కేసు నమోదు చేసి, శనివారం బంటనహాళ్, గుమ్మనూరు రైల్వే గేటు వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆలూరు సిఐ వెంకట చలపతి, చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్, వారి సిబ్బందితో వెళ్లి అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు చెప్పారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ బాష, సుబ్రహ్మణ్యం, మహబూబ్ బాషా, కానిస్టేబుళ్లు గురు, తిప్పన్న, రామోజీ పాల్గొన్నారు.


నిందితులను మీడియా ముందు హాజరు పరిచిన పోలీసులు